పనికిమాలినవాడు!

ఆఫీసునుండి అలసిపోయి కొంపకి చేరుకున్న సన్యాసిరావుకి గుమ్మంలోనే ఆరున్నొక్క రాగంలో ఎదురయ్యాడు ముద్దులకొడుకు మోహన్‌రావు చొక్కామీది బురదమరకలతోనే వాడు తండ్రిని కావలించుకొని వెక్కివెక్కి పడ్డాడు తెల్లగా మల్లెపూవులా మెరిసిపోయే ప్యాంటు కాస్తా ఖరాబయిపోవటంతో కొడుకుని దూరంగా తోసేసి బిరబిరా లోపలకు పొయ్యాడు నట్టింట్లో ఎడపిల్ల ఒంటేలు పోసుకొని అరచేత్తో చిచ్చికొడుతూంది ఉయ్యాల్లో ఆరునెల్ల పసివాడు కొంప ఎగిరిపోయేటట్లు గుక్కపడుతున్నాడు చెడ్డచిరాకు పుట్టుకొచ్చింది 'ఇదెక్కడ చచ్చినట్లు' — చెప్పులు విసురుగా మూలకు విసిరేశాడు

"ఇదిగో! ఎక్కడ చచ్చావ్, తొందరగా రా"

"ఏమిటా విసుక్కోవటం — ఏం కొంప మునిగిపోయింది" అంటూ దొడ్లోనుండి ఊడిపడింది ఊర్మిళ

"ఇక్కడ వీళ్ళనొదిలిపెట్టి దొడ్లో యేంచేస్తున్నట్లు - వాడు చూడు-ఆ బురద మరకలూ-ఆ చొక్కా ఉదే ఛీ! ఛీ! ఒంటేల్తో ఆడుకొంటూం వీడేమో కొంపలారిపోతూన్నట్లు ఒకటే ఏడుపు ఒక్కర్ని సముదాయిద్దామన్న ధ్యాసేలేదాయె" కసురుకుంటూ మంచం వాల్చుకొని కూలబడ్డాడు సన్యాసిరావు

"ఒక్కదాన్ని ఎంతకని చచ్చేది పొద్దుననగా పోయి యింట్లోవాళ్ళు చచ్చారా - లేదా అని చూట్టానికి మాత్రం ఏ అర్ధరాత్రికో మీరు అడుగు పెడతారాయె అన్నాలే తయారు చెయ్యాలా - పిల్లల్నే సముదాయించాలా-కొంచెం వీణ్ణెత్తుకోండి కూరగిన్నె మాడిపోతూంది."

"నీకు బుద్ధుందా లేదా-అడ్డమాలిన చాకిరీచేసి అలసిపోయి కొంపకొస్తే కాస్తంత ఊపిరి పీల్చుకోవటానికి వీల్లేదుగదా-యిల్లంతా నానా గందరగోళము - పైగా వాణ్ణెత్తుకో, వీణ్ణెత్తుకో అంటూ ఒకటే గోల. ఛీ! ఛీ! కొంపలో ఒక్కక్షణం కూర్చోలేకపోతున్నాను బతుకంటే విరక్తి పుడుతోంది దేంట్లోనైనా పడి చావాలనిపిస్తోంది." పెళ్ళాంమీద ఎగిరిపడ్డాడు సన్యాసిరావు.

ఆలపాటి లక్ష్మీనరసింహారావు

"ఎందుకట్లా మాటలు పారేసుకుంటారు యిక్కడ నేనొక్కతినే హాయిగా కూర్చున్నా నంటారా! ఎప్పుడో కోడి కూయకముందు లేచి క్షణం తీరికలేకుండా యిప్పటివరకూ చాకిరి చేస్తూ నే ఉంటిని పైగా మాటలుకూడా పడాల్సివచ్చె పాడు బతుకంటా - పాడుబతుకు. రాకరాక ఎప్పుడో రాత్రికొచ్చినా నానా రొష్టు పెడతారాయె మీరూరుకోండి పుణ్యముంటుంది

సన్యాసిరావుకి మండిపోయింది కాలుతో నేల అదిరిపోయేటట్లు తంతూ గావుకేక పెట్టాడు

"నోరు మూస్తావా లేదా? కప్పలాగా నోరు తెరిచి మాటకుమాట అంటించటంమటుకు నేర్చుకున్నావు ముందిక్కడనుండి కదులు''

"రమ్మనటం మీవంతే-పొమ్మనటం మీవంతే చూసేవాళ్ళకి ఎవరికైనా తెలుస్తుంది - ఎవరిమీద ఎవరెగిరిపడుతున్నారో మీకు దండంపెడతా ఊరుకోండి" అంటూ ఊర్మిళ లోపలికి పోయింది

''ఏమన్నావు? నేను నీతో పోట్లాట వేసుకుంటున్నానా! ఎంతెంత మాటలంటున్నావే ఏదీ అను-మళ్ళీ అను" వెంటబడ్డాడు సన్యాసిరావు

''మీకోదణ్ణం-నేను వాదమేసుకోలేను - నోరు మూసుకుంటున్నాను మీరు పోయి ఆ మంచం మీద కూర్చోండి. అన్నం కావటంతోనే పడేస్తాను." మాట కెదురు చూడకుండా ఊర్మిళ కూర కలబెడుతోంది

సన్యాసిరావు విసురుగా వచ్చి మంచంమీద కూలబడ్డాడు. "మాటకూడ మాట్లాడనీయకుండా వెధవను చేసి పారేసింది అలసిసొలసి నీరసంగా వస్తే ఒక నవ్వంటూ లేదాయె దాని దుంపతెగ - నవ్వు లేకపోతే మానె కాస్త శుభ్రంగా కనపడి పిల్లవాళ్ళను శుభ్రంగా ఉంచితే పాయె పైగా మాటకుమాట జవాబులాయె ఈ కొంపలో తినటంకంటే హోటల్లో నాలుగు మెతుకులు కొరకటం నయం" అనుకున్నాడు

పెద్దవాడు వీధి అరుగుమీద పండుకొని రాగాలొలికిస్తున్నాడు. చంటివాడు ఏడ్చేడ్చి నిద్రకుపక్రమించాడు. ఎడపిల్ల అంబాడుతూ యిల్లంతా చుట్టివేస్తూంది

నీరసంగా మంచంమీద వెల్లకిలా పండుకన్న సన్యాసిరావుకి ఒళ్ళంతా కొట్టుకపోయినట్లయింది. లోపలి నరాలన్నీ జివ్వున లాగుతున్నాయి రక్తం ఉరకలు పెడుతోంది

"పెళ్ళి కాకముందు ఎన్ని కలలు కన్నాను పాడైన ముక్కు - ఆ ముక్కు

చూచికాదూ దీన్ని పెళ్ళాడింది! కాటుక పెట్టుకున్న చక్రాల్లాంటి కళ్ళు నవ్వుతూండగా మాటిమాటికి ముక్కైగరేసే దీనికోసం తండ్రితో ఎన్ని దెబ్బలాటలాడాల్సొచ్చింది-ఆ వెంకటయ్య పదివేలిస్తానన్నాడ్రా-నూన్నారాయణ ఎనిమిదన్నాడు. దమ్మిడీ ఖరీదు చేయలేని ఆ ప్రకాశరావేమిస్తాడనిరా, వాడిపిల్లను చేసుకుంటానంటావు నేను చచ్చినా ఒప్పుకోననే తండ్రితో తానేమన్నాడు నేనొప్పుగుంటానన్లేదూ! డబ్బుకంటే జీవితాంతం తోడుగా బతికే పిల్లే ముఖ్యం అని తెగతెంపుల కూడా సిద్ధంకాలేదూ! - అవన్నీ మాసిపొయ్యాయి అప్పటి ఊర్మిళ కాదు పూర్తిగా మారిపోయింది కొంచెం విశ్వాసంకూడా లేదంటే - ఇంతకీ తానేమన్నాడు ఊర్మిళా! నేను ఆఫీసునుండి యింటికి వచ్చేసరికి నీవు స్నానంచేసి పిల్లలకు నీళ్ళుపోసి తలదువ్వి బొట్టుపెట్టి తెల్లటి బట్టలేసుకొని పీధరుగుమీద కూర్చోనుండండన్నాడు అంతకంటే ఎమన్నా పీసమంతమాట ఎక్కువన్నాడా! అప్పుడదేమంది - అమాంతంగా కాళికావతారమెత్తి నాకు తీరికెక్కడుంది మీరు పోయి మంచంమీద కూలబడండంటుందీ! పోనీ కోపంగా లేనప్పుడు ఎప్పుడైనా ఆ ముక్కు నాజూగ్గా ఒక్కసారి పైకి అంటుందా! ఎప్పుడూ కోపమొచ్చినప్పుడే అసహ్యంగా పైకి క్రిందికి అది లేచిపడుతుందాయె దీని మొగం తగలబడ. నానా అరుపూ అరుస్తుంది పక్కింటివాళ్ళు వినేటట్లు-పరువుపోయేటట్లు...'' మనస్సులో సాగదీసుకుంటూ విలపించాడు సన్యాసిరావు.

సన్యాసిరావు 'సెంటిమెంటల్ ఎఫెక్ట్స్' ఎక్కువగా ఉన్నవాడు గోరంతల్ని కొండంతలు చేసి అతని మనస్సు బాధపడిపోతుంది కోపం లేనప్పుడు మనిషి జావగారిపోతాడు పెళ్ళాంతో వివాదం ముగిసి అరగంట గడిచినా అతని మనసు శాంతించలేదు భార్య నన్నీవిధంగా అంది అని ఊహించుకుంటూ ఆ అనని విషయాన్ని కెలికి బాధపడిపోతున్నాడు "ఛీ! ఏమైనా సరే యీ యింట్లో నిమిషముండగూడదు ఈ రాత్రి ఎట్లా అయినా చచ్చిపోవాలె'' అంటూ ఒక నిర్ణయానికి వచ్చాడు. విసురుగా లేచి చెప్పులు తొడుక్కున్నాడు

"దాని దుంపతెగ! ఒకసారైనా బయటికొచ్చి చావదేం! చివరిసారి మొగమైనా చూచిపోదామనుకుంటే!"

సన్యాసిరావు చిందులుతొక్కుతూ అద్దంఉన్న గూటిదగ్గరికి నడిచాడు

"మనల్ని వదిలిపెట్టి పోవడానికి ఇష్టంలేనట్టుంది! అందుకనే యముడితో పోట్లాడుతున్నాడు!"

దువ్వెనతో క్రాపు సరిజేసుకున్నాడు అద్దంలో మొగం కందగడ్డలా క్రోధంగా కనిపించింది ఆత్మహత్య చేసుకోబోయేవాళ్ళు ముందు యిట్లాగే కనబడతారనుకున్నాడు మళ్ళీ జన్మలో అద్దం చూడటం పడుదుగదా అని రెండోసారి మొగం చూచుకున్నాడు

ఎంతకీ ఊర్మిళ బైటికి రాలేదు లోపలికిపోయి యీడ్చుకొద్దామా అనిపించింది చివరికి ఎందుకులే అనుకున్నాడు

వీధితలుపు ధడేలుమని వేసేశాడు ఇంతవరకూ మొగుడి చెప్పుల చప్పుడు వింటూఉన్న ఊర్మిళ అవికాస్తా ఆగిపోయి వీధి తలుపు చప్పుడు వినిపించేసరికి ఆందరగా బయటకు వచ్చింది

"అన్నం ఉడికింది భోజనంచేసి పొండి-మళ్ళీ ఎక్కడికిపోతున్నారు?" అంది

సన్యాసిరావు వెటకారంగా నవ్వాడు

"నక్షత్రాలు లెక్కపెట్టటానికి - తోడుగా వస్తావా - కలిసి లెక్కపెడదాము" చచ్చే విట్టేశాననుకున్నాడు

"ఎప్పుడోతిన్న అన్నము-కాస్తంత భోజనం చేసి పోరాదండీ - ఎప్పుడొస్తారో యేమో" కొంచెం విచారంగా వినిపించింది గొంతు

"నోటిని దెబ్బకు కట్టేసింది రాకాసి కూతురు అయితే నేను భోజనంచేసి నక్షత్రాలని మెడలు విరిగిపోయేవరకు లెక్కపెట్టి రావాలన్న మాట - ఏం విచారం! ఏం విచారం - అంతా దొంగనాటకం చచ్చినా యిక యిక్కడ భోంచేయ కూడదు "పేగులు అరుస్తున్నా వీధిలో పడ్డాడు

వీధిలో నడక ప్రారంభించిన ఐదు నిముషాలకు కాని కందగడ్డలాగా మారి పోయిన మొగాన్ని చిరునవ్వు చిందేలా తనవశంలోకి తెచ్చుకోలేకపోయాడు తలకాయ వంచుకొని చకచకా నడిచి పోతున్నాడు

"ముందుగా ఎక్కడికి దారి తీయటం? రైల్వే లైనువేపు పోయి యే యెక్స్‌ప్రెస్ క్రిందనో తలకాయ పెడితే — టకటకా — టకటకటక — అంటూ రైలు చక్రాలు మెడకాయను కసుక్కున తెంచేసి మైలు దూరం విసిరేస్తే — అబ్బో—భయంకరం—దాని కంటే కొంచెం తేలిగ్గా అయిపోయే పద్ధతి బాగుంటుంది ఏటి ఒడ్డుకుపోయి దారుణంగా పెరిగిన చింత చెట్టు కొసారు కొమ్మమీద కెక్కి "హర హరా" అంటూ క్రిందకి దూకితే లాభం లేదు! కాళ్ళూ చేతులూ విరిగి మనిషి చావకపోతే-నానా ఘోరంగా ఉంటుంది పోనీ రైలెక్కి యే బదరీ నారాయణం దారినో పోతూ ఎత్తాంటి ఒక కొండమీది నుండి అమాంతంగా లోయలోకి దూకేస్తే — బాగానే ఉంటుంది కానీ తనకా దారి తెలిసి చావదే-ఇంతకీ ఏం చేద్దాం "

ఆలోచనలో ప్రపంచాన్నే మరచి పోయి నడుస్తున్న సన్యాసిరావు భుజాన్ని పట్టుకొని ఒక చెయ్యి ఆపింది ఆ చేతికి సంబంధించిన వాడు సన్యాసి రావు "క్లోజ్ ఫ్రెండ్" రమణ

"ఏమిరోయ్ మిష్టర్! యిలా దారి తీసావ్ రాత్రిళ్ళు కొంపదలని మహానుభావుడవు ఎక్కడిక మహాత్మా!"

సన్యాసిరావు తెప్పరిల్లాడు ఎదురుగా రమణను చూచి తన నడక మందగించినందుకు గల కారణాన్ని తెలుసుకున్నాడు మొగం మీద చిరు నవ్వు మోసులెత్తింది

"ఏం! రమణా, ఎక్కడికో బయలు దేరావు భోజనం అయిందా"

"నీది?"

అయిందని అబద్ధమాడేశాడు సన్యాసిరావు

"అదృష్టవంతుడివిరా బ్రదర్! అనుకూలమైన దాన్ని పరికోరి చేసు కున్నావు ఇంకోగంటయినా గడవందే మనకి సాపాటు నాస్తి "

"తన పెళ్ళాన్ని పొగుడుతున్నాడు వెధవ రాస్కెల్! దానిసంగతి వీడికేం తెలుసు! తనపెళ్ళాం గుణంతా నెరగడు కానీ యితర్ల పెళ్ళాల గుణాన్ని అవలోకన చేశాననుకుంటున్నాడు. అంతేలే! పొరుగింటి పుల్లకూర రుచి."

"వస్తారా! కొంచెం షాపింగు చేయాలి. వెధవది ఫిబ్రవరి అని సంతోషిస్తే — యీ ఇరవయ్యోనిమిది నాడే పాలడబ్బా అయిపోయింది. నీదగ్గరేమైనా ఒక ఐదురూపాయలుంటే అప్పు పెడతావురా — తిరిగి తిరిగి కాళ్ళరగిపోతున్నాయ్."

"ఇదా వీడి అవుసరం-అడగటంలో కూడా "క్లాస్" వెలగబెడుతున్నాడు. అందుకేగావును బట్రాజు గుణం అద్దెకు తీసుకుంది. పరాయి వాళ్ళని మంచి చేసుకోవాలంటే వాళ్ళ పెళ్ళాలను పొగడాలనుకుంటున్నాడు చచ్చు వెధవ." అనుకున్న సన్యాసిరావు "లే" వన్నాడు. ఉన్నా చచ్చినా యీాయకూడ దనిపించింది.

"వస్తారా" అంటూ రమణ వెళ్ళిపోయాడు.

"ఇందాక ఎంతదాకా వచ్చాము- ఆఁ — బదరీనారాయణం దారిలో లోయలో దూకటం వరకు గాదూ: అది లాభం లేదు-పోవాలంటే కనీసం ఒక పెద్దనోటు కావాలి — లేకపోతే అనేక మహిమలు కలిగిన ఒక మునిపుంగవుని ఆశ్రయిస్తే — ఒకటి రెండేళ్ళల్లో మహామహిమాన్వితుడనై - దాని మనస్సు నావైపు తిప్పుకుంటే-" ఉలిక్కిపడ్డాడు సన్యాసిరావు. "మళ్లా దాన్నా—ఛీ! ఏ మొగం పెట్టుకొని."

ఆఫీసు మేనేజర్ దారిలో పోతూ సన్యాసిరావునిచూచి విష్ చేశాడు- మళ్ళీ తనకు చేస్తాడుకదా అనే నమ్మకంతో.

"ఈ వెధవ కెవడగా విష్ చేసేది - యివ్వాళెట్లా అయినా చచ్చిపోతుంటిని" అనుకొని సన్యాసిరావు వాడికేసి చిరునవ్వు వొలకపోశాడు - అందుకున్నట్లు — వాడికంటే పెద్ద ఆఫీసరులా.

మేనేజర్ గొంతు పచ్చివెలక్కాయ మింగింది. నాలిక్కొరుక్కొని అవమానంతో మొగం ముడుచుకుని వెళ్ళిపోయాడు.

"బలేగా మాడింది వెధవ మొగం- డబుల్‌రోష్టు పెసరట్టులా — లేకపోతే ఎంత నిక్కు — సెలవియ్యరా బాబూ అంటే-ఆఫీసంటే పడిచచ్చేవాడులా- పని చాలా ఉందంటాడు. రేపల్లా కుమిలి కుమిలి చస్తాడు. ఆఫీసంతా కోతిలాగా చిందులు తొక్కుతాడు" రేపటి వాడి ప్రవర్తన తలచుకుం

టుంటే పగళ్ళబడిపోయేటంత నవ్వొచ్చింది సన్యాసిరావుకి

మేనేజర్ని తలచుకుంటుంటే సన్యాసిరావుకి వాళ్ళఆఫీసరు గుర్తొచ్చాడు

"మంచి గుమ్మడికాయంత పొట్టని ఇన్ పర్టులో కనపడకుండా చేయాలని ఎంతగా బాధ పడుతాడు! గద్దముక్కు - చీదరికండ్లు — ఉన్నవా లేవా అనిపించే కోడిపొచ్చులాంటి నాలుగు వెంట్రుకలు — బోడిగుండుమీద గాలికి ఎగిరిపడుతూంటే ఎంతగా నవ్వొచ్చేది ఇంతకీ నేనే మన్నానని వాడికింత కోపం-యివ్వాళట్లాకసురుకున్నాడు" క్రితం దినం పదిగంటలప్పుడు ఆఫీసులో జరిగిన సంగతి జ్ఞాపకం వచ్చింది సన్యాసిరావుకి "అందులో తప్పేముంది — ఇంతలా నన్ను తిట్టటానికి" మళ్ళీ ఆ విషయాన్నే జాగ్రత్తగా తలచుకున్నాడు

రాజారావూ, రమణా అందరికంటే ముందుగా ఆఫీసుకొచ్చి బాతాఖానీ కొడుతున్నారు సన్యాసిరావు వచ్చి తనకుర్చీపై కూలబడ్డాడు మాటమీద మాటవచ్చి రాజారావన్నాడు "ఒరే రమణా, మన ఆఫీసర్ని అందరమూ పెద్దపులి అనుకుంటామా! ఎంత మంచి వాడనుకున్నావు! నిన్న సాయంత్రము జెబి బిస్కట్లు మెయిన్ బజార్లోతింటూ పోతున్నాడు నాకు ఎదురయ్యేవరకు విష్ చేసి తప్పుకోబోయాను దగ్గరకు పిలిచి ప్యాకెట్ లో ఒకటి తీసుకొని తిన్నదాకా వదిలిపెట్టలేదురా—బజార్లో చాలా సోషల్ గా ఉంటాడు" అంటూ నిన్నటి దినం తిన్నటువంటి బిస్కట్ రుచి ఇంకా యేమైనా మిగిలుందేమో నని నాలికతో పెదాలుతడువుకుంటు న్నాడు

రమణ ఆశ్చర్యపోయి "అలాగా— ఐతే చాలా మంచి వాడంటావ్?" అన్నాడు తనకుకూడా ఎప్పుడైనా అటువంటి ఛాన్సు దొరకవచ్చని కలలు కంటూ

"ఒరే! సన్యాసిరావూ — వింటున్నావా! మన ఆఫీసరు చాలామంచి వాడు" వేలుపెట్టి రాజారావు పొడిచాడు

సన్యాసిరావు వాడి అమాయకత్వానికి జాలిపడ్డట్లు మొగంపెట్టాడు

"ఒరే! యీ రోజుల్లో నడిబజార్లో నానా గడ్డికరవటం నాగరికతా లక్షణ మనిపించుకోదురా! అయినా నీ వన్న పాయింటుకొద్దాం తను తినేదేమిటో తినకుండా తన క్రింది ఉద్యోగస్థుణ్ణి తనతోపాటు తిన మనటం బలవంతం చేయటంగాక మరేమిటి! ఆ బిస్కట్ నీవు తీసుకోకుండా ఉంటే ఏంజరిగేది యివాళ ఆఫీసులో తెలిసేది పోనీ

"ఏమిటి సార్ ! నాకు పనంటే భయమా ? ఈ ప్రపంచంలో నా భార్యకుతప్ప మరి దేనికీ భయపడను"

సోషల్ ఫెలో అంటున్నావు అట్లా అయితే యివ్వాళ నీవు నాలుగు పచ్చి మిరపకాయలపకోడీలు కొరుక్కుంటూ మన ఆఫీసరుకి కనపడి ఆఫరుచేయి తీసుకొని తింటే అప్పుడు ఒప్పుకుంటాను" పకపక మని పగల బడింది నోరు

నగ్నసత్యం వింటానికి బావుండదు రాజారావుమింగలేక ఉమ్మిమింగాడు రమణ "అంతేరా! బలేగా చెప్పావు" అన్నాడు సన్యాసిరావుకి షేక్ హ్యాండు యిస్తూ

బహుశా యీ వార్తే ఎవరిద్వారానో ఆఫీసరు చెవిలోపడి ఉంటుంది ఇవ్వాళ పనిచేసుకుంటుంటే, పిలిపించి సన్యాసి రావును చెడామడా తిట్టాడు

"ఏమిటిసార్! అట్లాతిడతారు ఏం జేశాను?" అన్నాడు సన్యాసిరావు "ఏంచేశావా! అడ్డమాలిన డ్రాఫ్టు రాసి — ఇంకామాట్లాడు తున్నావా! ఇక్కడచూడు 'రిఫరెన్స్' అనేమాటలో యిది యన్నేనా అని- "యు" లాగా కనపడటంలే! ఇదిగో యిది మొదటి సారిగా తలచి వదలిపెడుతున్నాను

యికన్నుండి తలబిరుసుగా ప్రవర్తిం చావా "సస్పెన్డ్" చేస్తానని అగ్గిమీద గుగ్గిలం అయిపోయాడు.

మధ్యాహ్నం రెండుగంటలకు జరిగిపోయిన యీ విషయం తలంచుకుంటుంటే సన్యాసిరావుకి ఒళ్ళు మండిపోయింది. వెధవని చాచి లెంపకాయ కొట్టాల్సింది! పొరపాటు చేశాను. వాడి బొంద! వాడికి సంతకం పెట్టటంతప్ప చదవటంరాదే! వాడా నాకు వంకలుపెట్టేవాడు - రాజీనామా కాగితం రాసి మొఖం పగిలిపోయేటట్లు విసిరికొట్టి రావాల్సింది." ఉద్రేకంతో చేతులు నులుముకుంటున్నాయి.

"రేపటికి ఎట్లాగైనా చచ్చిపోతూనేఉంటిని. ఇవ్వాళ తిట్టినతిట్లకి ఆఫీసరు నాలుగుచుక్కలు కన్నీళ్ళు రాలవడంటూవా - రాలవడు - వాడిది గుండెకాదు - సీసపుగుండు - రమణగాడుమాత్రం ఏడుస్తాడు - అడపా తడపా అప్పిచ్చేవాడు దొరకడని - రాజారావు కొంచెం సంతోషిస్తాడు- యివ్వాల్సిన యాభైరూపాయిలు యివ్వటం తప్పినాయని. నన్ను యింతగా బాధపెడుతూందే - అది - అదే - నా పెళ్ళాం - ఊర్మిళ - రేపేం చేస్తుంది - ఏడుస్తుందా?-ఏడవదా? - ఛీ! పాడైంది-అది ఏడిస్తే నాకేం - ఏడవకపోతే నాకేం" వేగంగా నడుస్తున్నాడు సన్యాసిరావు.

కడుపులో ప్రేగులు అరుస్తున్నాయి. ఆకలో ఆకలో అంటూ చిన్నపిల్లాడిలా మారాము చేస్తున్నాయి-వాటికి సంబంధించిన యజమాని సన్యాసిరావు పడే బాధని గమనించకుండానే!

సన్యాసిరావు వాటిబాధ గమనించాడు. "అడ్డమాలిన కడుపు - పనికిమాలిన కడుపు - యీ కడుపుకోసం ఎన్నిబాధలు పడాలి - దేబిరించాలి - ంగదణ్ణాలు పెట్టాలి - దీనంగా చూడాలి - కుక్కకంటే హీనమైపోవాలి - ఒళ్ళమ్ముకోవాలి-ఏడవ్వే-ఏడవ్వే.'' తాననుకొన్న మాటలు తనకే నవ్వు తెప్పించాయి.

ఎట్లాఅయినా చస్తూనే ఉంటిని. కడుపునిండా తినే చద్దామనుకొని సన్యాసిరావు చొక్కాజేబులు తడుముకున్నాడు. అర్ధరూపాయిబిళ్ళ చేతికి తగిలింది-పరవాలేదనుకొని హోటల్లో దూరి 'పెసరట్. టీ' తీసుకొని బయటపడ్డాడు.

మంటలుమండే కడుపు నిండేవరకు మనసుకూడా చల్లారింది. "ఇప్పుడెక్కడికి పోవాలి"-చెరువుగట్టు కేసి పాదాలు దారితీస్తున్నాయి-చిన్నప్పుడెప్పుడో చదువుకునే రోజుల్లో సాయం

కాలేలు పుస్తకాలు పట్టుకొని చదువు కోవటానికి అక్కడికి పోయేవాడు అప్పుడు చిన్నమ్మని-ముతరాసి కులానికి చెందిన పడుచు - అందమైంది - రోజూ చేలకిపోయి గడ్డిమోపెత్తుకొని ఆదారినేవస్తూ శనక్కాయలూ, పెసరకాయలూ, ఊచబియ్యం పెట్టేది" చిన్నమ్మ జ్ఞాపకానికివచ్చేసరికి సన్యాసిరావు శరీరం పులకరించింది

"ఎంత బాగుండేది — ఒకరోజున మాత్రం అడిగాడు — పెసరకాయలు పెడతావా! అని ఆరోజునుంచి రోజూ అడగకుండానే పెట్టేది — ఇప్పుడేమయిందో — చదువైన తరువాత అటుకేసే పోలేదు—ఏం చేస్తూందో-పెళ్ళయిందా-పిల్లలా-యీమధ్యనఎప్పుడూ జ్ఞాపకానికి వచ్చిచావలేదు - వస్తే పోదును" మధురమైన ఊహాలు అల్లిబిల్లిగా అల్లుకుంటున్నాయి

"ఎవరది-అబ్బాయిగారు లాగుందే-ఎమండోయ్ అబ్బాయిగారు — బాగున్నారా" సన్యాసిరావు టక్కున ఆగిపోయాడు "వెన్నెల-నీడ - వెన్నెల నీడలో వేపచెట్టు క్రింద నిలబడింది ఎవరూ?" అనుకున్నాడు

"మరిచిపొయ్యారా! నేనండీ — చిన్నమ్మని - ఎందుకు మరచిపోరూ-పదేళ్ళాయె - చూచి"

వెన్నెల తెల్లబోయేటట్లు నవ్వింది చిన్నమ్మ వెన్నెలలోకివస్తూ

"నువ్వా! గుర్తుపట్టలే - బాగున్నావా చిన్నమ్మా - పెండ్లయిందా-మొగుడిదీవూరేనా-ఎప్పుడొచ్చావ్" గిబాగబా ప్రశ్నలు గుప్పించి వేశాడు

"చిన్నప్పటిగుణం చిన్నమెత్తు తగ్గలేదు ఇన్ని ప్రశ్నలు వేస్తే - ఎట్లా మాట్లాడేది" దగ్గరగావస్తూ అంది చిన్నమ్మ

చిన్నమ్మ ఏమారిపోయింది నడుము లావైంది కండ్లు కొంచెం నల్లగా—పెద్దగా అయినట్లున్నాయి — గొంతు కూడా మారింది — బుగ్గలు మాత్రం లావైనట్లున్నాయి బెరుకనేదిలేకుండా సన్యాసిరావు దగ్గరికవచ్చి కండ్లల్లో కండ్లుపెట్టి చూసింది,

"సడకగుర్తు పట్టాను-ఎక్కడుంటున్నారు? అసలే కనపడటం లేదు" ఇది వరకు చొరవే జ్ఞాపకానికి తెచ్చుకుంది

"ఇక్కడే—పెళ్ళయింది—ముగ్గురు పల్లలు రెండుప్లస్‌లు - ఒకటి మైనస్-నీకు"

"ఇద్దరు-ఒక ఆడా-ఒకమగా-మొన్న పండక్కి వచ్చాను - అత్తగారిది కోటయ్యకొండదగ్గర"

"చాలా మారిపొయ్యావు-లావుగా తయారయ్యావు - ఇప్పటికీ జ్ఞాపకం వస్తావు"

"మీరు మాత్రం - పెసరకాయలు శనక్కాయలు ఎవరు పెడుతున్నారు- ఏం పని యీ వూళ్ళో?"

''గుమస్తా ఉద్యోగం - ఇంగ్లీషులో క్లర్క్ అంటారు - జిహ్వా చచ్చి పోయింది చదువై పోయిందగ్గర్నుంచీ- నాలుగు పెసరకాయలు పెడతావూ?"

బాధంతా మరిచి పోయింది సన్యాసి రావు మనసు

''లేడీస్ సీట్ పక్కనే ఇవ్వండి.''

ఆది మీలాంటి ఉబలాటం మాత్రం కాదు.''

''మరైతే ఎటువంటిదంటారు? కొంచం వివరిద్దురూ?''

''తప్పకుండా, కాని ఇప్పుడు కాదు. ఇది తగిన సమయమూ కాదు; అనువైన ప్రదేశమూ కాదు. మరి మీరు వెళ్ళండి.''

బిందుమాధవి నేత్రాలలో కోపం స్పష్టంగా ద్యోతకమైంది. ''వెళ్ళకపోతే మానుకుంటానేమిటి? చక్కగా సరదాగానూ వుంటుంది. కాలక్షేపంగానూ వుంటుంది — సినీ ఆర్టిస్ట్సును చూద్దాం రమ్మంటే క్లాసులో పాఠం చెప్పినంత గందరగోళంగానూ మాట్లాడతారేమిటి?''

ఆగ్రహాన్ని, విసుపుదలనూ నడకలో వ్యక్తంచేస్తూ వెళ్ళికార్లోకూర్చొని ధన్ మని తలుపువేసుకుని, తక్షణమే స్టార్టు చేసుకొని పెద్దస్పీడుతో లాగించి దూసుకుపోయింది!

అదే తొలిపరిచయమైనా తనపైన ఏదో చనువూ, అధికారమూ వున్నట్లున్న ఆ ప్రవర్తనకు ఆశ్చర్యపోయాడు చక్రపాణి. ధన్ మన్న ఆ కారు తలుపు వేసిన శబ్దం కొండలలో ప్రతిధ్వనించి క్షణకాలం అతడి మనస్సును కలవరపెట్టింది. దుమ్ము రేపుకుంటూ దూసుకుపోతున్న ఆ లేత ఆకుపచ్చరంగు కారు మిలమిలలు కనుపించినంతవరకూ

హస్తూండిపోయాడు చక్రపాణి ఎందుకో
ఏకారణంగా అతడి పెదవులపై చిరు
నగవు నిలచింది

హేమంత ఋతువు కావడంవల్ల
పర్వత వాయువులతి శీతలంగా మేనిని
సోకుతున్నాయి సూర్య కిరణాలకు వెచ్చ
దనమేలేదు సప్న విపద్గ్రిస్తునివలె
విస్మయావిష్టుడై నిలచి భావనా స్రవంతిలో
తేలిపోతూన్న అతడు ప్రొద్దువాలటం
గమనించనేలేదు గాలిలో తేమ అధిక
మైంది ఇంకొక జాము ప్రొద్దుకంటె
ఎక్కువుండదు సంధ్యా సూర్యరశ్మిలో
పల్వంకలు మహీధర శిఖరాలు కిరీటాల
వలె ప్రకాశిస్తున్నాయి ఆలయంలో
స్వామికి ఉయ్యెలసేవ జరిగే సమయం
సమీపిస్తూండడంవల్ల తిరిగి వీధులు జనా
కీర్ణమవ్వసాగాయి

కూర్చున్న చోటునుండిలేచి నడక
సాగించాడు చక్రిపాణి తనబస వైపుగా
దేవాలయాంతర్భాగంనుండి సన్నాయి
వాయిద్యం మృధుమధురంగా విన
వస్తోంది సాయంకాలారుణకాంతులింకా
లీలగా దేవాలయ శిఖరాగ్రభాగంపై
దోబూచులాడుతున్నాయి ఆ కాంతులలో
బంగరుకలశా లొక్కసారి తళుక్కు
మంటున్నాయి గోపురపు గూళ్ళలో నివ
సిస్తూన్న పారావతాలు టపటపా రెక్కలు
కొట్టుకుంటూ అటు యిటు ఎగిరి తిరిగి
గోపురంపై వ్రాలుతున్నాయి

క్రమంగా సంధ్యాంధకారం మూల
మూలలా అలముకొన సాగింది దేవా
లయం చిత్ర విచిత్ర దీపాలంకరణతో
శోభాయమానంగా కన్పట్టుతూంది
సన్నాయి వాయిద్యమాగిపోయి అర్చ
కులు ఉచ్చైస్స్వరాలతో పఠిస్తూన్న
మంత్రాలు శ్రుతిపేయంగా వినవస్తు
న్నాయి చక్రపాణి భక్తి పారవశ్యంతో
ఆలయాభిముఖంగా నిలచి బయటినుండే
అంజలి ఘటించాడు దివ్యప్రశాంతి
నందిన మనస్సుతో నివాసం జేరుకొని
సూట్ కేస్ సర్దుకొని చేతబట్టి బస్సుస్టాండ
వైపు నడిచాడు

బస్సులూ, కార్లూ కొండలెక్కేవి
ఎక్కుతున్నాయి, దిగేవి దిగుతున్నాయి
ఆ వాహనాలలోని భక్తులు తమ ఆరాధ్య
దైవాన్ని పలువిధాల స్మరిస్తున్నారు,
తారస్థాయి కంఠస్వరాలతో జగము శీత
లము, శాంతము అయివున్నది ఆకసాన
ఒక్కటొక్కటిగా నక్షత్రాలుదయిస్తు
న్నాయి హేమంతకాల చంద్రికలో ఆ
వాలుకారాశి, దిగువ తిరుపతి నగరం,
పర్వతాల నావరించివున్న వృక్షలతాదులు
అతిమనోహరంగా చూపట్టుతున్నాయి
ఒక్కొక్కచోట పర్వత శృంగాలనుండి
వెలికివస్తూన్న నిర్ఝరాలు తళతళలాడ్తూ
వెండిరేకులలా కన్పిస్తున్నాయి చంద్ర
కిరణ ప్రసారోజ్వలమైన పర్వత శిఖరాలు
ఆ ప్రశాంత విభావరియందు ప్రశాంతంగా

నిలచిమనస్సు కాహ్లాదత కలిగిస్తున్నాయి. నీలాంబరాన శుధాంశుడు మందంగా తేలి పోతున్నాడు ఆ ప్రశాంత ప్రకృతిలో చక్రపాణి మనస్సాకింత సేపు ప్రాపంచిక చింత విస్మరించింది

3

మెత్తని అడుగుల సవ్వడికి చక్రపాణి తలెత్తాడు గుమ్మం పొడవునా నిల్చున్న అందాల భరిణ మాధవీ కుమారిని చూచి కొద్దిగా కలవరపడ్డాడు 'ఏమిటన్న'ట్లు కనుబొమలు వాటంతటవే ముడి బడ్డాయి

"మే ఐ గెటిన్ సర్ ?" కళతో మెరిసిపోతున్న కళ్ళను చక్రాల్లా తిప్పుతూ అడిగింది

'కిన్నెర కంఠమంటే యిదేకాబోలు' అనుకొంటూ 'యస్, గెటిన్' అంటూ కుర్చీ చూపించేడు అందంగా నడచి వచ్చి కూర్చుంటూ చుట్టూ కలియ జూచింది మాధవి ఆ రూమ్‌లో యింక ఎవరూ లెక్చరర్సు లేరు. అందరికీ క్లాసెస్ వున్నట్లున్నాయి ఒకమూల డ్రాయరు దగ్గర మాత్రం ఒక ట్యూటర్ కూర్చుని కాంపొజిషన్ బుక్స్ దిద్దు కొంటున్నాడు

"ఏం కావాలి ? యేమైనా నోట్సు కోసం వచ్చారా ?"

సమాధానంగా నవ్వింది మాధవి హ్యాండ్‌బాగ్‌లో నుండి ఒక కార్డు తీసి యిస్తూ "రేపు నా బర్త్‌డే" అంది

మందహాసంతో అందుకున్నాడు పాణి

"సాయంకాలం పార్టీ, ఎంటర్‌టెయిన్ మెంట్సూ అన్నింటికీ మీరు తప్పకుండా హాజరవ్వాలి '' దరహాసవదనంతో అతడి ముఖం పరీక్షగా చూస్తూ అంది

"అలాగే లెండి" చిరునవ్వుతో అన్నాడు

సందేహంగా తలెత్తింది మాధవి "నిజంగా వస్తారా, యేదో ఒక సమా ధానం చెబుతున్నారా ?"

బిగ్గరగా నవ్వేశాడు చక్రపాణి "ఎవరొచ్చేదీ, రానిదీ పిలుపులోనే నికరంగా తేల్చేసుకుంటారన్నమాట !"

"లెక్చరర్స్ అందర్నీ పిలిచేను, అందరూ తప్పక వస్తారు మీరుకూడా మానడానికి వీలులేదు'' అతడిపై తన కేదో అధికారమున్నట్లు చెప్పడం తనకే సిగ్గేసింది తీరా అనేశాక "తిరుపతి నుంచి వచ్చాక ఒకసారి మా యింటి కొస్తానన్నారు రాలేదేం ?''

''అయితే ప్రతి సంవత్సరం మీరిలా ఘనంగానే చేసుకుంటారా పుట్టినరోజు?" మాట మార్చాడు పాణి

ఒక్క క్షణం తటపటాయించి చెప్పింది ''నేను చేసుకోను, చేస్తారు మావేరెంట్సు "

"అదృష్టవంతులు !''

"అంతమాత్రానికే?'' అమాయకంగా

"బాగుంది-ఎక్కడ తేను! ఇది పెసర కాయలు వచ్చేకాలమేనా?" అని "రారాదూ-అట్లా-కట్టదాకా కలిసి మాట్లాడుకుంటూ పోదాము" వస్తే-ఏదైనా అడగాలనిపించింది పాడు మనసుకి.

"ఇంకానయం—రేపు పొద్దున మా యింటికి రండి — ఇప్పుడే రారాదూ — మళ్ళీ మరిచిపోతారేమో — కాసేపు

కలిసి మాట్లాడుకోవచ్చు-మా ఆయనని కూడా చూద్దురుగాని.''

''మీ ఆయనకూడా వచ్చాడూ — అయితే రేపు వస్తాలే — అప్పుడప్పుడూ కనపడుతూండు —— వస్తా'' తలకాయ తిప్పుకొని గట్టెక్కాడు.

చెరువునిండా నీళ్ళున్నాయి. కదిలే నీళ్లల్లో చంద్రబింబం బంగారు కలశంలా మెరుస్తోంది. పద్నాలుగు క్యారెట్లది కాదు — ఇరవై రెండు — జిగజిగమని మెరుస్తో అలలు ఒడ్డుకి తగుల్తున్నాయి. గోరు వెచ్చటిగాలి చెంపల్ని వేళ్ళతో నిమురుతూంటి. జుట్టు రేగగొడుతూంది - జవరాలులా-ప్రియురాలులా -

గుడిదగ్గర మెట్లచివర చతికిల పడ్డాడు సన్యాసిరావు. నీళ్ళు కాళ్ళ కానుతున్నాయి-అహా కాళ్ళే నీళ్ళని తంతున్నాయి.

''ఒకవేళ చిన్నమ్మే కనుక వస్తె యేం మాట్లాడేవాడు - సిగ్గులేకపోతే సరి-నయం-ఇంకా వచ్చింది కాదు - నానాతిట్లు తిట్టేది——అంతవరకు చూపించిన అభిమానం కాస్తా చంపుకునేది - చివరికి దీనికి యిటువంటి పాడుబుద్ధి పుడుతుందేం - అదే యీ మనసుకి-ఆడది ఒంటరిగా కనిపించిందంటే చాలు - అసలే కోతి - కల్లు తాగింది - ముల్లు గుచ్చుకుంది - నిప్పు తొక్కింది —— అప్పుడు దానిగంతులు చూడలా — అదేమాదిరి — కొంచెం ఎక్కువ. నిక్షేపంలాంటి పరువు పోయేది. చిన్నప్పుడు పెసరకాయలు పెట్టిన ఆపద్బాంధవిని-అనాధ రక్షకిని-యీ రాత్రి నాశనం చేసి ఉండే వాడిని'' లెంపలు వేసుకున్నాడు

సన్యాసిరావుకి నీరసం కమ్మింది. చిన్నమ్మ మీద ఆక్షణంలో కలిగిన ఆలోచనకి చాలా బాధపడ్డాడు. కండ్ల వెంట గిర్రున నీళ్ళు తిప్పుకున్నాడు. ఇటువంటి పాడు ఆలోచన వచ్చినందుకు చావటం ఉత్తమం-మనసు చావుచావుమని పదేపదే పోరుపెట్టింది.

''ఎట్లా చావటం —— దేంట్లోపడి చావటం'' గొణుక్కున్నాయి అస్పష్టంగా పెదిమలు.

''వెర్రివాడా! — చావుకే మార్గం దొరకలేదా —— చూడూ —— ఎన్ని నీళ్ళున్నాయో —— రాకాసి లాంటి పెళ్ళాంతో పోరు క్షణంలో ముగిసి పోతుంది — రక్తాన్ని పీల్చే జలగలాటి ఆఫీసరు పీడావదిలి పోతుంది - పాడు కోరికలు కోరే శరీరంలోని దానవుడు కిక్కురు మనకుండా చస్తాడు-లే-లేచి కర్తవ్యం పాలించు'' వ్యధతో మూలిగే మనసు గోలపెట్టింది.

-సన్యాసిరావు లేచాడు-మోకాళ్ల లోతు నీళ్ళల్లోకి దిగాడు.

''ఒళ్ళంతా గడ్డకట్టుకపోయే యీ

చన్నీళ్ళలో - దీంట్లోపడి చావాలా - ఎంతలోతుందో ఏమో-నీళ్ళల్లో పడ్డ వాడు వెంటనే చావడటగా-మూడు మాట్లు మునిగి లేచి-బిందెడు నీళ్ళు తాగి పోతాడటగా..."

"ఎన్ని నీళ్ళు తాగితేనేం - ఎన్ని మాట్లు మునిగి లేస్తేనేం - చావటం ఖాయం - పడు - వెంటనే దూకు - దెబ్బకి ప్రాణం పోతుంది."

"నీ ఒడుపు నాకు తెలుసులే-నన్ను వదిలించుకొందామని - ఇంతకష్టంగా చావటమా-కొంచెం తేలిగ్గా చచ్చే ఉపాయం ఉంటే బాగుణ్ణు - విషం మింగితే - చేదుగా ఉంటుందటగా - తీరిగ్గా ఆలోచించాలి."

గబగబా ఒడ్డెక్కాడు సన్యాసిరావు. కాళ్ళు గడగడా వణుకుతున్నాయి. నడవలేక కూర్చున్నాడు.

"నీకు చద్దామని లేదు - నువ్వు దేనికీ పనికిరావు - ఏ పనీ చేయలేవు - పెళ్ళాందగ్గరికిపోయి తప్పయిందని ఒప్పుకో ...''కిలకిలానవ్వింది మనసు.

''నవ్వు-అంతే నవ్వు-నవ్విన నాప చేనే పండుతుందంటారు-ఇంతకీ నేను చావననా - తప్పకుండా చస్తాను - ఇంటికి తిరిగి పోవటమా-కల్లోమాట- అయినా నా చావు సంగతి నీకెందుకూ-నోరుమూసుకొని నీ పనేదో నీవు చేసుకోరాదూ!" పైకే మాటల్ని వదిలేశాడు సన్యాసిరావు.

''నేనా-నిన్నా! చావమన్నానా- పుట్టిది-నువ్వే పెళ్ళాంతో పోట్లాటేసుకొని చస్తానని యీ చెరువు దగ్గరకొచ్చావు మాట్లాడవేం''

"నీ అమ్మకడుపు కాలా-అంతలా అరుస్తావేం. దణ్ణంపెడతా - నోరు మూసుకోవే!"

మనస్సు ఆపుకోలేక నవ్వాపుకుంది. సన్యాసిరావు దానికి చేయెత్తి నమస్కరించాడు.

''మరిచేపోయినా - నిన్న మాలతి వచ్చిందటగా - ఎట్లాఉందో ఏమో - చిన్నప్పుడు ములక్కాడలా ఉండేది. యీ పదాది మూడుమాట్లు నవసినవసి యింటికొచ్చిందట. దాని తండ్రి బొద్దింకమీసాల మామయ్య - కనపడటం లేదు - ఏమిచేస్తుందో-దాన్ని చూచివచ్చిన తరువాత చస్తేనేం...?"

"చావకుండా తప్పించుకోవటానికి ఉపాయం-కాకపోతే మాలతికీ నీకూ సంబంధ మేమిటి - ఉన్న సంబంధం ఏనాడో ఊడిపొయ్యె."

"నువ్వు కాస్త ఊరుకోవే-తెంచుకుంటే తెగిపోయేయా యీ మమతలు - బంధుత్వం - పైగా మేనమామ బిడ్డ - పేరుకూడా నా పేరులాంటిది కాదు - మాలతి - అంటుంటేనే ఒక

పున్వు జ్ఞాపకానికి రావటంలా-చిన్న ప్పటినుండి కలిసి పెరిగాము-అన్నింటి కంటే ముఖ్యం నన్ను ప్రేమించింది-దాన్ని చూట్టం తప్పా!"

"పుట్టిది - అది నిన్ను ప్రేమించ లేదు-నిన్ను నీవే మోసంచేసుకుంటు న్నావు."

"కాదు గట్టిది. లేకపోతే రేపు పెళ్ళనగా నగలన్నీ పెట్టుకొని అర్ధ రాత్రి కొంపవదలి నా గది కొందు కొస్తుంది - వచ్చినది పోకుండా నాకీ సంబంధం యిష్టంలేదు బావా! యిద్ద రమూ కలిసి ఎక్కడకన్నా పోదాము-నన్ను నువ్వే చేసుకో-అంటూ కాళ్ళా వేళ్ళా పడలా-అప్పుడు నే నేమన్నా - అంతా అయిపోయిన తరువాత పరువూ మర్యాదా నట్టేట్లో కలిపి యిల్లా రావటం మంచిది కాదని యింటిదాకా - ఏడ్చేదాన్ని సాగనంపి రాలా?"

"పరువు కోసం కాదు ఆరోజు నువ్వు పాకులాడింది - నాకు తెలుసు-ఆ బొద్దింక మీసాల- మామయ్యకు భయపడి "

"అదీ ఉందిలే-సరేగాని-నీ కివన్నీ ఎల్లా తెలిసాయి - నా పర్సనల్ ఎఫైర్సన్నీ-ఊర్మిళకే తెలవవే?"

"నా మాటవిని యింటికి పో - ఊర్మిళ ఎదురు చూస్తుంటుంది - ఇంత వరకూ అన్నం తిన్నదో లేదో - లే - తొందరగా లేచిపో!"

మనస్సు మెడపట్టుకొని గెంటింది. సన్యాసిరావు కదలకుండా అల్లాగే కూర్చున్నాడు. ఎన్నో విషయాలు మెదడులో మెదిలేవరకు పెళ్ళాంమీద కోపం కొంచెం తగ్గింది.

"ఒకవేళ చచ్చిపోయాననుకో - డైలీపేపర్లల్లోఫొటోపడుతుందా-దేశా నికి సెలవలిస్తారా - రోజువారీ కార్య క్రమం ఇరవైనాలుగు గంటలనుండి కొంచెం తగ్గుతుందా - నా పెళ్ళానికి సానుభూతి సందేశాలూ - గంపెడు టెలిగ్రాములూ అందుతాయా - అందవు-నేనేం దేశానికి నాయకుణ్ణా-ఆఫీసులో కాలికింద చెప్పుని - చెప్పు కింద తేలునాయె - నెలచివరిరోజు గదా - కొంపలో అన్నీ అయిపో వచ్చాయి. ఇప్పుడు చస్తే చుట్టాలంతా వచ్చి మీదపడితే-కావాల్సిన సామా నెల్లా - అదే వాళ్ళను మేపటానికి - ఊర్మిళ బతుకేమయిపోతుంది-అయినా ఆత్మహత్య చేసుకున్న వాళ్ళని ఆస్ప త్రిలో ముక్కలుముక్కలుగా కోస్తా రటగా — అదేదో తలచుకుంటుంటే బతికుండగనే కోసినట్లుంది. ఈ చావు చ ప్రకంటే ఊరుకోవటం మంచిది కాదూ!"

దీనంగాచూస్తూ బాష్పాలు రాలు

"ఉహుఁ, మా అబ్బాయికి కట్నం అక్కర్లేదు-ఉంటానికి యిల్లివ్వండి-చాలు!"

స్తున్న ఊర్మిళ బస్ట్ సైజు ఫోటో సన్యాసిరావు మనసులో మెదిలింది. దాన్ని అంతగా యేడిపిస్తున్నానే అనుకుని చాలా బాధపడి పోయాడు.

"పరికోరి చేసుకున్న వాణ్ణి-దాన్నట్లా పడిపి స్త్రీభగవంతుడు నన్ను క్షమిస్తాడా-పడిచింది-ఒకరునన్ను క్షమించేదేమిటి-రోజూ నాతో ఎంతగా పోట్లాట వేసుకుంటూంది-నరకం-ఆ కొంపలో మళ్ళీ కాలు పెట్టటమా! కలలో "

సన్యాసిరావు మనస్సు మళ్ళీ ఉద్రేకపడింది ముక్కుపుటాలు ఆగకుండా పాములాగా బుసలు పెడుతున్నాయి. గోరువెచ్చనిగాలి చల్లదనానికి మళ్లింది. చలిగాలి చొక్కాలోదూరి కితకితలు పెడుతూంది ముంగురులు నుదుటి మీదపడి ఆడుకుంటున్నాయి. రావాకులు గాలికి టప టప కొట్టుకొంటున్నాయి — దాదాపు అరగంట గడిచింది. విషయం అంటూ లేని అంతు లేని ఆలోచనలో నుండి మెదడు దిగ్గున లేచి కూర్చుంది.

"ఒక వేళ చచ్చిపోవటమే నిజమైతే-నాలుగేండ్ల మోహన్ రావు ఏమైపో

తాడు ?— చదువు చెప్పించే వాళ్ళు లేక నీళ్ళకావిళ్ళు మోసుకొని బతుకుతాడు-పిల్లది యేమౌతుంది?- ఒడితెలాగా ఎదిగి పెళ్ళికాక గుదిబండగా తయారవుతుంది. పాలుకుడిచే పసివాడేమైపోతాడు?- ఏమో - చెప్పలేను. అంతా వీధిలోపడి అడుక్కు తింటూంటే ఫలాని సన్యాసిరావు సంతానం అంటే- ఎంత నామోషీ - ఇన్సూరెన్సన్నా కట్టలేదు — వాళ్ళెట్లా బతుకుతారు. వచ్చేటప్పుడు దానిమొగమైనా చూడకపోతిని - పిల్లవాళ్ళని కడసారిగా ముద్దాడకపోతిని ఆచంటివాడిమీదే మనసుపోతూంది - అచ్చంగా తల్లిపోలిక - ముక్కూ మొగం అంతా అచ్చుపోసినట్లే."

చావటం రేపటికి వాయిదా వేసి సన్యాసిరావు దిగ్గున లేచాడు. మనిషి క్రుంగిపోయాడు. "ఎందుకు! నా మనసు పిల్లలమీద యింత కొట్లాడుతుంది. చావదలచుకున్నవాణ్ణి చావకుండా ఎందుకు తిరిగిపోతున్నాను. నేను పనికిమాలినవాణ్ణి. మనిషైపుట్టినవాడు ఏ రోగమోవచ్చి చావాలి. అంతేగాని వాళ్ళంతవాళ్ళు చావలేరు. అహ-అలాగామ. ఏమైనాగాని రేపు తప్పక చావాల్సిందే — కడసారిగా అందరిమొగాలు బాగాచూచి-కొంచెం బాధలేని చావు కోరుకోవటం పెద్ద తప్పేమీకాదు." అనుకుంటూ ఇంటి గుమ్మందగ్గర ఆగిపోయాడు.

"పిలవటమా-వద్దా"

లోపల నిశ్శబ్దంగా ఉంది. గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. "అది ఉందా. లేకపోతే యే బావిలోనైనా దూకిందా!" ఉరకలు వేసే మనస్సును ఆపుకోలేక మెల్లగా తలుపుతట్టేడు.

ఊర్మిళ తలుపు తెరచుకొని వెలుపలికి వచ్చింది. మొగమంతా ఏడ్చి ఏడ్చి పీక్కుపోయింది. మొగుడి చేయి పట్టుకొని "ఇంతసేపు ఎక్కడున్నారు? నన్నిలా ఏడిపిస్తే మీకేమొస్తుంది." బావురుమంటూ ఏడ్చింది.

సన్యాసిరావు గుండె ద్రవించిపోయింది. "పాపం! అన్నం తిన్నదో లేదో! తిననట్లేఉంది — ఏమైపోయాననుకుందో! ఊరుకో అందామా-వద్దా..."

వద్దనుకుంటూనే పెళ్ళాం కళ్ళనీళ్ళు తుడిచాడు సన్యాసిరావు. ఆడదాని ఏడుపుకే కరిగిపోయే తాను ఎందుకూ పనికిమాలినవాణ్ణనుకున్నాడు.

"ఇద్దరికీ కలిపే వడ్డించు" అంటూ మూలిగి కాళ్లుకడుక్కుంటానికి పెరటివైపు నడిచాడు

అనుకున్నపని ఒక్కటీ సాధించలేని సన్యాసిరావు ఎప్పుడూ "పనికిమాలిన వాణ్ణ"ని తిట్టుకుంటాడు. ★